**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

కలిసి మెలిసి యున్న కలహాలు వచ్చినా
సమసిపోవునంట సత్వరముగ
బేషజాలునున్న భేదముల్ రావచ్చు
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

# నీలగిరి ఎక్స్‌ప్రెస్


RNI - TELTEL/2023/87644

తెలుగు దిన పత్రిక

సంచిక : 157 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 4-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



## నా ఆరోగ్యం బాగానే ఉంది..

- పుకార్లను నమ్మకండి..
- మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్

న్యూయార్క్

ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్ -మిగతా 2 లో



## ట్రంప్ టారిఫ్స్ వేళ రష్యాతో భారత్ మరో భారీ డీల్..?

- మరిన్ని ఎస్-400 కోసం చర్చలు

న్యూఢిల్లీ

అమెరికాతో టారిఫ్స్ యుద్ధం, పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయమై మాస్కోతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు రష్యా అధికారులను ఉటంకిస్తూ అక్కడి మీడియా వెల్లడించింది. భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యా తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది.భారత్ ఇప్పటికే ఎస్-400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. -మిగతా 2 లో

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

## కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బీఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కేసీఆర్ కుటుంబంలో కలహాలు
- కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయం మాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సీఎం రేవంత్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు -మిగతా 2 లో





## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

- ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు
- కాంగ్రెస్‌పై మరోమారు కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్ సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు- 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే -మిగతా 2 లో

## కాళేశ్వరం కేసు పక్కదారి కోసమే బీఆర్ఎస్ డ్రామా

- కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన
- ఫోన్ ట్యాపింగ్ పై ఎందుకు అడగడం లేదు
- మీడియాతో మంత్రి బండి సంజయ్



కరీంనగర్,

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ -మిగతా 2 లో

## 6న హైదరాబాద్ గణేష్ నిమజ్జనం

### హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా

**హైదరాబాద్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ-కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల -మిగతా 2 లో





## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

- కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

న్యూఢిల్లీ,

యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 -మిగతా 2 లో



## కేసీఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

- మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,

కెసిఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి -మిగతా 2 లో

## పరేడ్‌లో భారీ అణు క్షిపణిని ప్రదర్శించిన చైనా..

### వామ్మో అది అంత పవర్‌ఫుల్లా..!




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పొరుగు దేశం చైనా తన అమ్ములపొదిలోని అత్యాధునికమైన భారీ అణు క్షిపణి ని ప్రదర్శించింది. విక్టరీ డే మిలిటరీ పరేడ్ లో ఈ క్షిపణిని ప్రదర్శించి, ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ భారీ అణు క్షిపణిని 'డీఎఫ్-5సీ గా వ్యవహరిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఈ సరికొత్త మిసైల్ -మిగతా 2 లో

# బీఆర్ఎస్‌కు కవిత గుడ్‌బై

## ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేస్తూ స్పీకర్‌కు లేఖ




- ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేస్తూ స్పీకర్‌కు లేఖ
- చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటూ కేసీఆర్‌కు విజ్ఞప్తి
- హరీశ్‌రావు ట్రబుల్ షూటర్ కాదు.. ట్రబుల్ క్రియేటర్ అంటూ ఎద్దేవా
- ఆరడుగుల బుల్లెట్ ఇప్పుడు తనను గాయపరిచిందంటూ ఆవేదన
- మున్ముందు అందర్నీ గాయపరుస్తుందని హెచ్చరిక
- సంతోశ్‌కు ధనదాహం ఎక్కువని ఆరోపణ
- ఏ పార్టీలోకి వెళ్లేది లేదు
- అందరితో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ

**హైదరాబాద్సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మాజీ సీఎం కేసీఆర్ తనయ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీమా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. తన ఎమ్మెల్సీ పదవికి కూడా కవిత రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేసిన లేఖను తెలంగాణ భవన్ ఇన్‌ఛార్జి రావుల చంద్రశేఖరరెడ్డికి, ఎమ్మెల్సీ పదవికి సంబంధించిన రాజీనామా లేఖను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి పంపారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీనామా గురించి ప్రస్తావించారు. ఇప్పటి వరకు పార్టీలో తనపై జరిగిన కుట్రలు, -మిగతా 2 లో

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

(మొదటి తరువాయి)

తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు– దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు–కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు–కుంటు–న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్ ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు– అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పరేడ్‌లో భారీ అణు క్షిపణిని ప్రదర్శించిన చైనా..

(మొదటి తరువాయి)

రేంజి తెలిస్తే షాకవ్వాల్సిందే. ఎందుకంటే ఈ భూగోళం మొత్తం కూడా ఈ భారీ మిస్సైల్ రేంజిలోకి వస్తుంది. అంటే ఈ భూమండలంలో ఎక్కడున్న లక్ష్యాన్నైనా ఈ భారీ అణుక్షిపణి ధ్వంసం చేయగలదని, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను సైతం ఛేదించుకొని వెళ్లగలదని నిపుణులు చెబుతున్నారు. డీఎఫ్–5సీ ప్రత్యేకత ఈ క్షిపణిని ఒక్క వాహనంపై తీసుకెళ్లడం సాధ్యం కాదు. దీనిని మూడు భాగాలుగా తరలించి, ఆ తర్వాత అసెంబ్లింగ్ చేసి ప్రయోగిస్తారు. గత డీఎఫ్–5 కన్నా డీఎఫ్–5సీని వేగంగా ప్రయోగానికి సిద్ధం చేయవచ్చని అణ్వాయుధ నిపుణుడు ప్రొఫెసర్ యాంగ్ చెంగ్జిన్ వెల్లడించారు. దీన్ని భారీ బొరియ నుంచి కూడా ప్రయోగించవచ్చు. ఈ మిసైల్ భూమిపై ఏ మూలన ఉన్న లక్ష్యాన్ని అయినా ఛేదించగలదు. చైనా ఈ క్షిపణిని ప్రయోగిస్తే శత్రువు ఎక్కడా దాక్కొనే అవకాశమే ఉండదు. శత్రు దేశంలోని భూగర్భ స్థావరాలను కూడా ఇది ఛేదించగలదు. డీఎఫ్–5సీని ప్రయోగించే విధానం కూడా విభిన్నంగా ఉంటుందని యాంగ్ చెప్పారు. ఈ భారీ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి దాడి సమయంలో శబ్ధం కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించగలదు. దాంతో ప్రస్తుతం ఉన్న గగనతల రక్షణ వ్యవస్థలకు దీన్ని ఎదుర్కోవడానికి అతి తక్కువ సమయం మాత్రమే ఉంటుంది.

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

(మొదటి తరువాయి)

సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు– పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ– సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు– గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు


(మొదటి తరువాయి)

లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు– తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్–ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జిఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్ఫరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

# బీఆర్ఎస్‌కు కవిత గుడ్‌బై

(మొదటి తరువాయి)

వివక్ష గురించి ప్రస్తావిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చి, తనను బయటకు పంపారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ జోగినేపల్లి సంతోశ్‌కుమార్‌లపై కవిత మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారు అవినీతి పరులు, వారి వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందంటూ పునరుద్ఘాటిం చారు. బీఆర్ఎస్‌లోని కొందరు (హరీశ్, సంతోశ్) తనపై పని గట్టుకుని దుష్ప్రచారం చేశారని వాపోయారు. డబ్బు ఆలోచన, సంపాదన యావ ఉన్నవాళ్లే తమ ముగ్గుర్ని (కేసీఆర్, కేటీఆర్, కవిత) విడదీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మొదట తనను బయటకు పంపా రంటూ చెప్పుకొచ్చారు. ఇది ఇక్కడితో ఆగదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. 'నాన్నా.. మీ వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్న దాన్ని, మీ చుట్టూ ఏం జరుగుతోందో దయచేసి తెలుసుకోండి ' అంటూ కేసీఆర్‌ను వేడుకు న్నారు. కేటీఆర్‌కు మున్ముందు ప్రమాదం పొంచి ఉందంటూ హెచ్చరించారు. తద్వారా బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకు నేందుకు కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు. తనపై అక్రమ కేసుల నేపథ్యంలో తీహార్ జైల్లో ఐదున్నర నెలలు ఉన్నానని కవిత ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బీసీలకు రిజర్వేషన్లు,



గురుకులాల్లోని సమస్యలు, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం తదితరాంశాలపై తెలంగాణ జాగృతి తరపున పోరాడానని ఆమె గుర్తు చేశారు. వీటితోపాటు తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, బనకచర్ల, భద్రాచలం ముంపు ప్రాంత సమస్యలపై అనేక కార్యక్రమా లను నిర్వహించానని తెలిపారు. తనకు పార్టీకి వ్యతిరేకంగా పని చేయాలనే ఆలోచనే ఉంటే గులాబీ కండువా కప్పుకుని, ఇవన్నీ నిర్వహించేదాన్నా? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు తనను పార్టీ నుంచి ఎలా బహిష్కరిస్తారని ఆమె నిలదీశారు. ఈ విషయాలపై బీఆర్ఎస్‌లోని పెద్దలంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోశ్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా? సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది కదా? అని ఆమె వ్యాఖ్యానించారు. తాను సామాజిక తెలంగాణ కావాలని అడగటంలో తప్పేముందని ప్రశ్నించారు. ఒక అన్నకు చెల్లిగా, మహిళా ఎమ్మెల్సీగా తనపై కుట్రలు జరుగుతున్నాయంటూ గతంలో తెలంగాణ భవన లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పానని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టించు కోలేదని విమర్శించారు. ఈ విషయంలో కనీసం నాకు ఫోన్ చేసే తీరిక కూడా మీకు లేదా అన్నా? అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. పార్టీలో తనకే న్యాయం జరగనప్పుడు ఇక మామూలు మహిళా కార్యకర్తల పరిస్థితేంటని అడిగారు. తెలంగాణ ఉద్యమంలో హరీశ్‌రావు మొదట్నించీ ఉన్నారన్న వాదనలో వాస్తవం లేదని కొట్టి పారేశారు. 'మా నాన్న టీడీపీని వీడి టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు మొదట వ్యతిరేకించింది హరీశ్‌రావే, మనకెందుకు మామా.. ఇవన్నీ, కోటిన్నర ఇస్తామంటున్నారు, తీసుకుని బిజినెస్ చేద్దాం' అంటూ హరీశ్ ఆనాడు తన తండ్రిని వెనక్కులాగేందుకు ప్రయత్నించారని విమర్శిం చారు. 2009లో వైఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆయన్ను కలిసి చర్చలు జరిపిన వారిలో హరీశ్ రావు ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా సీఎం రేవంత్‌కు ఆయన లొంగిపోయారని ఆరోపిం చారు. ఇటీవల రేవంత్, హరీశ్ ఒకే విమానంలో ప్రయాణించారని తెలిపారు. 'హరీశ్, సంతోశ్ బీఆర్ఎస్‌ను పట్టిపీడిస్తున్న జలగలు ' అంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు

## నా ఆరోగ్యం బాగానే ఉంది..

(మొదటి తరువాయి)

మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేనుచనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు– తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు– మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు–న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

## ట్రంప్ టారిఫ్స్ వేళ రష్యాతో భారత్ మరో భారీ డీల్..?

(మొదటి తరువాయి)

పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్–400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్–400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది.చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్–400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది.

## కాంగ్రెస్ పార్టీదిదండుపాళ్యం బ్యాచ్

(మొదటి తరువాయి)

పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు– అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ–ఆర్ నిప్పులు చెరిగారు.పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు–న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కాళేశ్వరం కేసు పక్కదారి కోసమే బీఆర్ఎస్ డ్రామా

(మొదటి తరువాయి)

అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఏం? చేయకపోతే ఏం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

## కేసీఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

(మొదటి తరువాయి)

కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

## 2025 సెప్టెంబర్ 4, గురువారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
భాద్రపద మాసం
శుక్లపక్షం
తిథి
శుక్ల ద్వాదశి: సెప్టెంబర్ 4 ఉదయం 4:22 నుంచి సెప్టెంబర్ 5 ఉదయం 4:08 వరకు
శుక్ల త్రయోదశి: సెప్టెంబర్ 5 ఉదయం 4:08 నుంచి సెప్టెంబర్ 6 ఉదయం 3:13 వరకు
నక్షత్రం
ఉత్తరాషాఢ: సెప్టెంబర్ 3 రాత్రి 11:08 నుంచి సెప్టెంబర్ 4 రాత్రి 11:43 వరకు
శ్రవణ: సెప్టెంబర్ 4 రాత్రి 11:43 నుంచి సెప్టెంబర్ 5 రాత్రి 11:38 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:30 - 5:18
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:50 - 12:39
అమృతకాలం: సాయంత్రం 5:09 - 6:47
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 1:47 - 3:19
యమగండం: ఉదయం 6:06 - 7:38
వర్జ్యం: ఉదయం 7:20 - 8:58, రాత్రి 3:42- 5:18
గులికా: ఉదయం 9:10 - 10:43
దుర్ముహూర్తం: ఉదయం 10:12 - 11:01, సాయంత్రం 3:07 - 3:56

# యూరియా కొరతపై కలెక్టర్‌కు వినతిపత్రం

**-బీజేపీ నేతల ఆందోళన**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీజేపీ నేతలు ఆరోపించారు. సెప్టెంబర్ 3న జిల్లా కలెక్టర్ ఏవో శ్రీనివాస్‌కు బీజేపీ సీనియర్ నాయకుడు పల్లె సదానందం నేతృత్వంలో వినతిపత్రం అందజేశారు. "గత ఖరీఫ్–రబీ సీజన్లో కేంద్రం 12.47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసింది. 2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్‌తో ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. కేంద్రం 267 ధరకు యూరియా అందిస్తుండగా, 2236 సబ్సిడీ భరిస్తోంది" అని సదానందం వివరించారు. పెద్దపల్లి జిల్లాలో ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు బయో ఫర్టిలైజర్లను ప్రోత్సహిస్తూ, అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నాయని, రైతులకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. "అక్రమంగా యూరియా విక్రయిస్తున్న షాపులపై చర్యలు తీసుకోవాలి. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పర్శ సమయ్య, బెజ్జంకి దిల్లీప్, పెండ్యాల కుమార్, బండ కరుణాకర్, రేవల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శోభారాణి-ఉద్యోగ విరమణ

రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

బడుగు జీవుల పంతులమ్మా...!
పేదల బడిలోన వెలిసినావమ్మా
ఆటపాటల్లోను అలరించినావు
చదువు సంధ్యల్లో వికసించినావు
//బడుగు//
దేశ్ ముఖ్ వంశాన జన్మించినావు
బసవరాజు వంశాన జీవించినావు
//బడుగు//
ఇందుమతి-లక్ష్మీకాంతరావు లకు
గారాల పట్టి పెద్ద కూతురై నావు
//బడుగు//
శోభారాణి-వెంకటేశ్వర రావులు
ఆదిదంపతులై పేరు పొందినారు
//బడుగు//
ఉద్యోగము వచ్చినా వెంటనే....!
నీ జీతము యెంతని అడిగిరో..!?
//బడుగు//
ఆ గవర్నమెంటు కొలువు 398
నా కిరాయిలా మందం అంటివి
నీ పిల్లజెల్లలను సాదుకుంటివి
//బడుగు//
మురిపాల కూతుళ్ళు ఇరువురు
భార్గవి-పావని అక్కాచెల్లెండ్లూ..!
పై చదువు చదివి జీవిస్తువున్నరు
//బడుగు//
ప్రయాణముల్లో వస్తుపోతుంటే
ఆరోగ్యమెంతో..! క్షీణించిన గాని
//బడుగు//
పట్టు సడలని పంతులమ్మా
నీయెదలోన ఎన్నెన్ని గాథలో
మా బడిలోనే మరిచిపోదువో
//బడుగు//
దేహం సహకరించక పోయినా
ఆ సెలవులు యెన్నో మిగిలినా
నీవు జీవిత చరమాంకమమ్మా
నీ ధ్యేయము మరువ లేదమ్మా
//బడుగు//
మహేశ్వరం మొదలు నీది ప్రస్థానం
ఎనిమిది ఊర్లు నీవు తిరిగొచ్చినావు
చరికొండ గ్రామం కడ్తాల మండలం
ఉద్యోగం నీవు విరమించుకున్నావు
//బడుగు//
కులము అంటు లేనేలేదు నీలో
మానవత్వమే మెండు మీలో..!
ఎంత గొప్పని మనసు మీదో...!
ఎంత తీయని చెలిమి మీదో...!!

డా"జోగు కృష్ణయ్య
M.P.H.S-చరికొండ, కడ్తాల మండలము, రంగారెడ్డి జిల్లా




# బీజేపీ ధర్నాలు రాజకీయ లబ్ధికే అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు

**కాంగ్రెస్ నేతల ఘాటైన స్పందన**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని, అదే ఓర్వలేక బీజేపీ నాయకులు నిరసన దీక్షలు చేపడుతున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కడ్తాల మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ పాల్గొని బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్య, వైద్యం, సాగునీరు, త్రాగునీరు, విద్యుత్, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి రంగాల్లో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు రాష్ట్రానికి రావలసిన నిధుల కోసం ఒత్తిడి చేయకుండా, స్థానిక స్థాయిలో నిరసనలు చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వైద్య సాయం, రూ.2 లక్షల పంట రుణ మాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు, సన్న వరి ధాన్యానికి రూ.500 బోనస్ వంటి పథకాలు అమలవుతున్నాయని, ఇవన్నీ బీజేపీ నేతలకు కనబడడం లేదని నేతలు ప్రశ్నించారు. "ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోంది. 6 గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో కల్వకుర్తి నియోజకవర్గం 20 నెలల్లో అద్భుత ప్రగతి సాధించింది" అని నేతలు పేర్కొన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి మొండిచేయి చూపిస్తుంటే, బీజేపీ నాయకులు తమ అధినేతలను ఎందుకు ప్రశ్నించరని వారు నిలదీశారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిలకడగా కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, అభివృద్ధిని అడ్డుకోవడమే వారి లక్ష్యమని నేతలు విమర్శించారు. సమావేశంలో బీచ్య నాయక్, చేగురి వెంకటేష్, బోసు రవి, లక్పతి నాయక్, మల్లేష్ గౌడ్, సత్యం యాదవ్, మంకీ శ్రీను, వినోద్, జవహర్లాల్ నాయక్, తులసి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బూత్ సమ్మేళనంలో రామచంద్రరావుకు సన్మానం



**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తొలిసారి కరీంనగర్ బూత్ సమ్మేళనానికి విచ్చేశారు. సెప్టెంబర్ 3న జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాడ వెంకట్ రెడ్డి, అలివెల్లి సమ్మి రెడ్డి, దండు కొమరయ్య, ఏనుగుల అనీల్ తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ విద్యా సేవల విస్తరణకు ముందడుగు

**షాద్‌నగర్‌లో 25,000 ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ**





**షాద్‌నగర్, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 25,000 ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు గందె సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో, నోట్‌బుక్స్ దాతల సహకారంతో జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యా సేవల విస్తరణకు ఇది ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కార్యవర్గ సమావేశంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి రేణిగుంట గణేష్ గుప్తా, పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా, మాజీ అధ్యక్షులు అర్థం లక్ష్మయ్య గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు రమాదేవి, మాజీ ప్రధాన కార్యదర్శి సరాపు రమేష్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారు రమేష్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, బుక్స్ కమిటీ చైర్మన్ గాఉన్నారు, కో-చైర్మన్ అన్మరి మురళి గుప్తా తదితరులు పాల్గొన్నారు. అతిథులుగా బద్రీనాథ్ గుప్తా, దండు రాహుల్ గుప్తా, నీల రవీందర్, బండారి శంకర్, గాజవాడ యశ్వంత్ రాజ్, గడ్డం ఆంజనేయులు, మల్పెద్ది శ్రీనివాస్, మల్లిపెద్ది శ్రీనివాసులు గుప్తా, పోల శశిధర్, పెద్ది రామ్మోహన్, దండు రామ్మోహన్, కొత్త రవి, గడ్డం నంద కిషోర్, త్రినాథ్ తాటి, విజయ్ కరుణాకర్, ప్రకాశ్, దండు రాము, గుడిపల్లి రమణ తదితర ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

### గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన అమరావాది లక్ష్మి నారాయణ గుప్తా



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ గణేష్ మండపంలో ప్రతిష్టించిన గణనాథుని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరావాది లక్ష్మి నారాయణ గుప్తా. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ కమిటీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై రైతుల ఆందోళన

- యాచారం సొసైటీ వద్ద ఉద్రిక్తత



**యాచారం, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా యాచారం కోఆపరేటివ్ సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు తెల్లవారుజామున నుంచే బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచే చెప్పులు లైన్లో పెట్టి నిలబడిన రైతులు, గంటల తరబడి వేచి ఉన్నా అధికారులు స్పందించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. పంటలు నాశనమవుతున్నా, ఎరువుల కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించిన రైతులకు నిరాశే ఎదురైంది. యూరియా బస్తాల కొరత, టోకెన్ల పంపిణీలో అవ్యవస్థలు, అధికారుల నిర్లక్ష్యం కలగలిపి రైతుల ఆగ్రహాన్ని మరింత పెంచాయి.సకాలంలో ఎరువులు అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తీవ్ర విమర్శలు గుప్పించారు. "పంటలు చేతికి రాకముందే నాశనం అవుతున్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే మేమేం చేయాలి?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ వద్ద తోపులాటలు, వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. వృద్ధులు, మహిళలు నీరసం తో పడిపోవడం వంటి ఘటనలు కూడా నమోదయ్యాయి. రైతుల సమస్యలను పట్టించుకోని అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ పరిస్థితి కేవలం యాచారంలోనే కాదురాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. ప్రభుత్వ స్పందన లేకపోవడం, వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# చౌదర్పల్లిలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ





**యాచారం, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలం చౌదర్పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సెప్టెంబర్ 3న నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గౌర నరసింహ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు ఇప్పటికీ ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా చౌదర్పల్లి గ్రామ నూతన టీడీపీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా కొమ్ము యాదయ్య, ఉపాధ్యక్షులుగా గొర్రె బీరప్ప, కొంగర యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కొంగర శ్రీశైలం, కార్యదర్శులుగా గొర్రె మల్లేష్, ముక్కెర యాదయ్య, కోశాధికారిగా కొమ్ము మల్లయ్య, సలహాదారులుగా ముక్కెర రాములు, కొంగర జంగయ్య, సన్నాయిల రాజు బాధ్యతలు స్వీకరించారు. గౌర నరసింహ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాచారం మండలంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కలిగించిన పార్టీగా తెలుగుదేశం ఎప్పటికీ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి వంగల కృష్ణ, జక్కరామిరెడ్డి, మెట్టు దామోదర్ రెడ్డి, నక్క మహేందర్ యాదవ్, కొంగర వెంకట్ రెడ్డి, లతీఫ్, నక్క వెంకటేష్, సభావత్ అర్జున్, ఇంజమల్ల దాసు, మాజీ ఎంపిటిసి కొంగర జంగయ్య, కొమ్ము యాదయ్య తదితర నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# డిండి మండల పరిధిలో 450కిలోల నల్లబెల్లం పట్టివేత



**దేవరకొండ,సెప్టెంబర్ 03(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో భారీగా నల్ల బెల్లం అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది.నల్గొండ జిల్లా ప్రొహిబిషన్స్ & ఎక్సైజ్ అధికారి సూచనల మేరకు విశ్వాసనీయ సమాచారం ఆధారంగా దేవరకొండ ఎస్ హెచ్ ఓ బృందం డిండి మండల పరిధిలో తవక్లాపూర్ నుండి చెరుకుపల్లి వెళ్లే రోడ్డులో నిఘా నిర్వహించారు.ఈ సందర్భంగా టాటా ఇండికా TS15HA2427 నెంబర్ గల కారు ను ఆపి తనిఖీ చేయగా 30 సంచుల్లో మొత్తం 450 కిలోలనల్ల బెల్లం మరియు పటిక స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు నేరం జరిగిన ప్రదేశం నుండి పారిపోయాడు.దేవరకొండలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నమని ఎస్.ఎచ్.ఓ.తెలిపారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-శాంతియుత వినాయక శోభాయాత్రకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వినాయక నిమజ్జన శోభాయాత్ర శాంతియుతంగా, ఉత్సాహభరితంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగ మాల్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఉన్నతాధికారులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశించిన మార్గాల గుండా మాత్రమే శోభాయాత్రలు సాగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ఆనందంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసుల ఆరోపణ

అచ్చంపేటలో 2018 ఘటనలపై నేతలు ఇప్పటికీ కోర్టుల చుట్టూ



**అచ్చంపేట, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నేతలపై కక్ష సాధింపు చర్యలుగా అక్రమ కేసులు నమోదు చేసినట్లు అచ్చంపేట నియోజకవర్గ నాయకులు ఆరోపిస్తున్నారు. 2018లో ప్రభుత్వ పనితీరును ప్రశ్నించినందుకు, పలువురు కాంగ్రెస్ నేతలపై కేసులు నమోదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కేసుల ప్రభావంతో పంబలి బుచ్చయ్య, కుందా మల్లికార్జున్, కోరే రేనయ్య, లక్ష్మణ్, మనోహర్, ఖైరాత్, జబ్బు వెంకట్, సంతోష్, లడ్డు యాదవ్, టి. శీను, అచ్చంపేట తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్ తదితరులు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది.

# తండ్రి ఆత్మహత్య

ముగ్గురు చిన్నారుల ఆచూకీ మిస్టరీ



**వెల్దండ, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ శివారులో బుధవారం తెల్లవారుజామున ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతదేహంగా కనిపించడం కలకలం రేపింది. హైదరాబాద్ -శ్రీశైలం హైవే బుర్రగుంట సమీపంలో పురుగుల మందు పక్కన ఉండటంతో, పోలీసులు ఇది ఆత్మహత్యగా ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుడు ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం బోయపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (35). కుటుంబ కలహాల నేపథ్యంలో, తన భార్య దీపికతో గొడవల అనంతరం మోక్షిత (8), వర్షిని (6), శివధర్మ (4) అనే ముగ్గురు పిల్లలతో కలిసి శనివారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరాడు. అనంతరం నాలుగు రోజులుగా డిండి ప్రాజెక్టు పరిసరాల్లో తిరుగుతున్నట్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు.అయితే, మృతదేహం లభించిన సమయంలో పిల్లలు కనిపించకపోవడం పోలీసులకు మిస్టరీగా మారింది. పెద్ద కుమార్తె మోక్షిత మాత్రమే చివరిసారిగా వెంకటేశ్వర్లతో కనిపించినట్లు సీసీ ఫుటేజ్ ద్వారా వెల్లడైంది.మిగతా ఇద్దరు పిల్లల ఆచూకీ ఇంకా తెలియకపోవడంతో ప్రకాశం జిల్లా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, వెల్దండ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పారమిత విద్యార్థుల హవా



**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1, 2 తేదీల్లో సప్తగిరి కాలనీలో జరిగిన 69వ అండర్-14, అండర్-17 వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 50 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో పారమిత విద్యార్థుల హవా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఆమనగల్లులో మట్టి మాఫియా దందా

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం




**వేములపల్లి, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో మట్టి మాఫియా దందా రోజురోజుకీ పెరిగిపోతున్నది. ప్రభుత్వ బోర్డులు ఉన్నా, జెసిబీలతో కొండలను తవ్వుతూ మట్టిని అక్రమంగా తరలిస్తున్న మాఫియా గాళు అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుంటున్నారు. అర్ధరాత్రి ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తూ, ప్రభుత్వ భూములను లూటీ చేస్తున్న ఈ మాఫియా గుంపు, న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన శనార్తి రిపోర్టర్‌ను అసభ్య పదజాలంతో దూషిస్తూ, వాహనాన్ని అడ్డగించి దాడికి ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 'అక్రమ తవ్వకాలు సహించం - కఠిన చర్యలు తప్పవు" అంటూ ఎమ్మార్వో హేమలత హెచ్చరికలు జారీ చేసినా, మైనింగ్ మాఫియా గాళ్లు వాటిని నీటి మీద బుడగలుగా భావిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ప్రజల ఆస్తిని మింగేందుకు భారీ స్కెచ్ వేసిన మాఫియా గుంపు, కొండలను తవ్వుతూ కోట్ల రూపాయల విలువగల భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ దందాకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి.

# జిపి కార్మికుల వేతనాల చెల్లింపుపై వినతి

ఎంపీడీవోకు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం



**ఎలిగేడు, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జిపి కార్మికులు ఎంపీడీవో భాస్కర్ రావుకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. వేతనాలు తక్షణమే చెల్లించాలని, జీవో నెంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారం, గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ నవరాత్రులు, దుర్గ నవరాత్రుల సమయంలో విధుల్లో పాల్గొనే కార్మికులకు ప్రమాదం జరిగితే రూ.20 లక్షల పరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగురాల లచ్చయ్య, కావంపల్లి దేవేందర్, ఆసంపల్లి చంద్రయ్య, నారాయణ, రాజయ్య, రాజ మల్లయ్య, సతీష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.


# ముగిసిన స్కూల్ గేమ్స్ సెలక్షన్స్



**దేవరకొండ,సెప్టెంబర్ 03(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ ఐ. గొప్ప నాయక్ అన్నారు. డిండి మండలంలో బుధవారం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల బాలికల కబడ్డీ, వాలీబాల్, ఖో - ఖో క్రీడల సెలక్షన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విద్యార్థులను ఉద్దేశించి చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు అత్యంత అవసరమని సూచించారు. క్రీడల్లో మన మండల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి , స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ జిహెచ్ఎం గీతాంజలి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వి యాదయ్య,పి.ఇద్దయ్య,వి. శ్రీనయ్య, శ్రీనివాస్, మోడల్ స్కూల్ పిడి రవి, నవనీత, గురుకుల పిడి జ్యోతి, కేజీబీవీ పిడి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్‌లో బీజేపీ నిరాహార దీక్ష

కాంగ్రెస్ పాలనపై ఘాటైన విమర్శలు






**ఆమనగల్, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్ మున్సిపాలిటీ గాంధీ చౌక్ చౌరస్తాలో బీజేపీ నాయకులు ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పిటిసి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీల్లో నిరాహార దీక్షలు నిర్వహించామని తెలిపారు. “కాంగ్రెస్ గ్యారంటీల గారడి – 6 అబద్ధాలు, 66 మోసాలు” అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని, అభివృద్ధి పేరుతో రైతుల భూములు గుంజుకుంటున్నారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన అంటూ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజావ్యతిరేక విధానాలతో నిరసనలపై లాఠీచార్జీలు, అక్రమ అరెస్టులు చేస్తోందని పేర్కొన్నారు. విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు, ఉద్యోగ నియామకాల్లో నిర్లక్ష్యం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, ప్రజలు గత రెండు సంవత్సరాల్లో తీవ్రంగా నష్టపోయారని అన్నారు. డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో, బీజేపీ నాయకులు రేవంత్ సర్కారు వైఫల్యాలపై ప్రజల తరపున ప్రశ్నలు వేస్తున్నారని తెలిపారు. విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారం జరుగుతోందని విమర్శించారు. ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, శ్రీకాంత్ సింగ్, కృష్ణా నాయక్, చెన్నకేశవులు, బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఎర్రోవోలు మహేష్, సీనియర్ నాయకులు పత్య నాయక్, మలక్తా వెంకటయ్య, జగన్ రెడ్డి, బాలు నాయక్, ప్రవీణ్ రెడ్డి, విష్ణు చారి, యాదయ్య, పారిష్ యాదవ్, పాండు, రాము నాయక్, సురేందర్, సంజ్యా నాయక్, సిద్దు, హరి, మేడిశెట్టి శ్రీధర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలుపై బీజేపీ నిరాహార దీక్ష



**మాడుగుల, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కుభ్యతాండ గ్రామంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గం బీజేపీ సీనియర్ నేత, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష చేపట్టారు. దీక్షకు కర్షకులు, కార్మికులు, పెన్షన్‌దారులు పెద్ద ఎత్తున హాజరై బీజేపీ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కుభ్యతాండ బూత్ అధ్యక్షులు నేనావత్ శ్రీను నాయక్, మాజీ ఉపసర్పంచ్ మంగ్తా నాయక్, గిరిజన మెర్చ అధ్యక్షులు రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకట్రాం, జవహర్ లాల్, గన్య, హనుమంతు, రాములు, శ్రీను తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటు చోరీపై నిరసన రాష్ట్రపతికి లేఖ



**దేవరకొండ, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** “వోటు చోరీ హటావో ప్రజాస్వామ్యం బచావో” నినాదంతో ఎన్‌ఎస్‌యూఐ పోస్టల్ కార్డు ఉద్యమం బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో రాష్ట్రపతికి లేఖ రాసి, ఓటు చోరీపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌యూఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ సహకారంతో మోడీ ప్రభుత్వం ఓటు చోరీ విధానాలు అమలు చేస్తోందని ఆరోపించారు. ఒకే వ్యక్తికి అనేక ఓట్లు ఉండటం వంటి లోపాలను రాహుల్ గాంధీ ఇప్పటికే నిరూపించినప్పటికీ, అధికార యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ‘ఒకే వ్యక్తికి ఒకే ఓటు” అనే రాజ్యాంగ సూత్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే అని, ఈ తప్పిదాలను వెంటనే సరిదిద్దాలని రాష్ట్రపతికి లేఖ ద్వారా కోరినట్టు తెలిపారు. “ప్రజాస్వామ్యం బతికే ఉండాలంటే ఓటు హక్కు సురక్షితంగా ఉండాలి” అని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యూనుస్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన సైదులు, కో–ఆప్షన్ సభ్యులు సాదిక్, యువజన కాంగ్రెస్ నేతలు రాంసింగ్ నాయక్, పొట్ట ప్రభు, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాంకింగ్ అవగాహన



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆక్సిస్ బ్యాంక్ స్పర్శ్ కార్యక్రమం లో భాగంగా బుధవారం పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను బ్యాంక్ బ్రాంచ్‌కు ఆహ్వానించి, ఏటీఎం వినియోగం, లోన్స్, క్రెడిట్ కార్డులు, డిపాజిట్లు, విత్‌డ్రావల్స్ వంటి అంశాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ ప్రాధాన్యం గురించి విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని బ్యాంకు అధికారులు తెలిపారు. పాఠశాల మేనేజ్‌మెంట్ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆక్సిస్ బ్యాంక్ సేవలు ఆఫీసులు, హాస్పిటల్స్, వ్యాపార కేంద్రాలు వంటి అన్ని రంగాలకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, గోల్డ్ లోన్ మేనేజర్ చంద్రకాంత్, గుండ్ల శ్రీకాంత్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల, వితంతువుల సభకు పిలుపు



**మహేశ్వరం, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ, సెప్టెంబర్ 8న కందుకూరు మండల కేంద్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వికలాంగుల పెన్షన్‌ను 4000 నుంచి 6000కి, అలాగే గీత, బీడీ, చేనేత కార్మికుల పెన్షన్‌ను 2000 నుంచి 4000కి పెంచాలని డిమాండ్ చేశారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, వితంతువులు పెద్ద ఎత్తున తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి బక్కని రవి మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు రాయికుంట గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు ఆదిరాల భారత్ మాదిగ, యాదమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, సుశీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహిత –చేవెళ్లకు జీవం.. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ విమర్శలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో బుధవారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) మాట్లాడుతూ, ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని, నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జిల్లా ప్రజలకు శుభవార్తగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయినట్లు, కల్వకుంట్ల ఫ్యామిలీ కూడా కుప్పకూలిందని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే బీఆర్ఎస్ శ్రేణులకు వెన్నులో వణుకు పుడుతుందని వ్యాఖ్యానించారు. చేవెళ్ల మాజీ మంత్రి ప్రజల కోసం పోరాటం చేయకుండా రాజకీయ ధర్నాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. నాడు తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో సొంత నిధులతో బోర్లు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. యూరియా కొరతకు కేంద్రమే కారణమని, కేంద్ర మంత్రులు మేల్కొని రైతులకు మేలు చేయాలని కేఎల్‌ఆర్ సూచించారు.

# చేయూత పింఛన్లపై అవగాహన శిక్షణ

డైరెక్టర్ గోపాల్ రావు




**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ జిల్లా కళాభారతిలో సెప్టెంబర్ 3న 11 రకాల చేయూత పింఛన్లపై, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఆర్పీ హైదరాబాద్ డైరెక్టర్ గోపాల్ రావు ముఖ్యంగా పాల్గొన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, చేనేత, గీతా కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్, పింఛన్ల మంజూరిపై అర్హతలు, నిలిచిపోయిన కేసులపై మండల స్థాయిలో విచారణ జరిపి రోల్‌బ్యాక్ చేయాలన్నారు. ఫేషియల్ రికగ్నిషన్ మొబైల్ యాప్ ద్వారా అథెంటిఫికేషన్, డీఓపీ పోస్టల్ ద్వారా పంపిణీపై అవగాహన కల్పించారు.అవగాహన సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. కార్యక్రమంలో శ్రీధర్, డిపిఓ, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, పెన్షన్స్, పోస్టల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వీరపట్నంలో వినాయక చవితి ఉత్సవాలు



**వీరపట్నం, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా వీరపట్నంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 3న గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు ప్రముఖ న్యాయవాదులు అంజన్ రెడ్డి, ముద్దం వెంకటేష్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు టేకుల రామ్ రెడ్డి, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నియోజకవర్గ అధ్యక్షులు సూరమోనీ సత్యనారాయణ, జిల్లా జర్నలిస్ట్ సంఘం నాయకులు చెరుకూరి మహేందర్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేవైఎం, విశ్వహిందూ పరిషత్ నాయకులు విజయ్ కుమార్, రాఘవేందర్, ముత్యాల శివకుమార్, ఆకుల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులు సిద్ధం

## ప్రభుత్వం మాత్రం నోటిఫికేషన్‌పై మౌనం




**వనపర్తి,సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై అధికార యంత్రాంగం పూర్తి స్థాయి సన్నాహాలు ప్రారంభించింది. కోర్టు కూడా రెండు నెలల్లోపు తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లా స్థాయి అధికారులు ఓటర్ జాబితాలు ఖరారు చేసి, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల వరకు అన్ని చర్యలు చేపట్టారు.అయితే, ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలకమైన అధికారిక నోటిఫికేషన్ మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయలేదు. దీంతో ఎన్నికలపై అనిశ్చితి ముసురుకోవడంతో పాటు, ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. “అధికారులు సిద్ధంగా ఉన్నారు.. కోర్టు ఆదేశాలు కూడా స్పష్టంగా ఉన్నాయి.. అయితే ప్రభుత్వం ఎందుకు నోటిఫికేషన్ విడుదల చేయడంలో ఆలస్యం చేస్తోంది?” అనే ప్రశ్న ఇప్పుడు ప్రతిచోటా వినిపిస్తోంది. గతంలో ఎన్నికలను వాయిదా వేసిన అనుభవం ఉండటంతో, మరోసారి అదే దారి పట్టే ప్రయత్నమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజాస్వామ్యానికి పునాది అయిన స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడితే, ప్రజల హక్కులు, స్థానిక పాలన దెబ్బతింటుందని రాజకీయ వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవిశ్వాసం పెరిగే ప్రమాదముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గణనాథుడికి ఘన పూజలు భక్తుల సందడి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని 129వ డివిజన్ సంజీవ్ గాంధీ నగర్లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ లక్ష్మీ కుంకుమార్చనలు, గణపతి హోమాలు, సుబ్రహ్మణ్య స్వామి అభిషేకం, ఆంజనేయ స్వామి పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అన్నప్రసాదం కార్యక్రమం ఘనంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు మందాటి నవీన్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిత్య, సంతోష్ రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రమేష్, సునీల్, వినయ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు. సూరారం సీఐ సురేష్ కృష్ణ, సిపీఐ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్, స్థానిక కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై భక్తి వాతావరణాన్ని మరింత ఉద్దీపింపజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకున్న అసోసియేషన్ సభ్యులు, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని తెలిపారు.

# “కొత్త పార్టీ పెట్టాలి.. మహిళ సీఎం కావాలి”

## -గంధం సుమన్ మాదిగ



**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతర పోరాటం చేస్తున్నారని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ ప్రశంసించారు. “కవిత గారు కొత్త పార్టీ పెట్టాలి. తెలంగాణ మహిళ ముఖ్యమంత్రిగా ఆమెను స్వాగతిస్తాం” అని ఆయన పేర్కొన్నారు.దళితులు, మహిళలు, కార్మికుల సమస్యలపై కవిత గారు జీవితాన్ని త్యాగంగా మార్చి పోరాటం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆమె పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకురాలిగా గుర్తింపు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గ్రేటర్ అధ్యక్షులు బండి అజయ్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి ప్రభుదాస్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ వక్కల కుమారు మాదిగ, జి. శ్రీకాంత్ మాదిగ, యాదగిరి మాదిగ తదితరులు కవిత గారికి సంపూర్ణ మద్దతు ప్రకటించనున్నట్లు తెలిపారు.

# వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలు







- -పట్టించుకోని అధికారులు...
- - ప్రజలకు ఆశ కలిగించి తిరిగి నిరాశ చూపడం ఎందుకు?
- -నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల దుస్థితి
- - వైద్యులు లేని ఆసుపత్రి, ఇబ్బందులు పడుతున్న ప్రజలు





**బాలాపూర్,సెప్టెంబర్ 03(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, బాలాపూర్ మండలం, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల గత మూడు నెలలుగా వైద్యులే లేని శూన్యావస్థలో ఉంది. ప్రతిరోజూ 80 – 100 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి చేరుకుంటున్నా, వారికి చికిత్స అందించే హెూమియోపతి వైద్యులు అందుబాటులో లేరు.
అదనంగా, మందులు ఇవ్వాల్సిన మెడిసినిస్ట్ సిబ్బంది కూడా తరచూ గైర్హాజరు అవ్వడం వల్ల, ప్రభుత్వ వైద్యసేవల కోసం ఆశపడి వచ్చే ప్రజలు తిరిగి నిరాశతో వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు –
“డాక్టర్లు లేని ఆసుపత్రి ప్రజలకు ఏమి ఉపయోగం? ప్రజలకు ఆశ కలిగించి, తిరిగి నిరాశపరచడం ఎందుకు?”

**డిమాండ్లు**

ఖాళీగా ఉన్న వైద్యుల పదవులను తక్షణమే భర్తీ చేయాలి.
మెడిసినిస్ట్ సిబ్బంది క్రమబద్ధంగా హాజరు అవ్వేలా చర్యలు తీసుకోవాలి.
ఆసుపత్రిని పూర్తిస్థాయిలో సిబ్బందితో నింపి, ప్రజలకు సరైన వైద్యసేవలు అందేలా చూడాలి.
ఇంత దారుణమైన నిర్లక్ష్యం కొనసాగితే, ప్రజలు ఆందోళనకు దిగక తప్పదు.
అధికారులు కళ్ళు తెరచి వెంటనే చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.

# రాత్రికి రాత్రే సమాధులు మాయం



సమాధులు మాయం
పూర్వీకుల అస్థికలు ఇవ్వాలని డిమాండ్



దబిల్ గూడలో.. గతంలో ఉన్న దళితుల గోరీలు

## ఆందోళనకు సిద్ధమైన బీజేపీ

**మహేశ్వరం, సెప్టెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడా గ్రామంలో దళితుల స్మశాన వాటికలో సమాధులు తొలగించి, అస్థికలు మాయం చేసిన ఘటన కలకలం రేపింది. జన్నపాక కుటుంబ సభ్యులు తమ సొంత వ్యవసాయ భూమిలో 2006లో సమాధులు ఏర్పాటు చేశారు. అనంతరం భూమిని విక్రయించగా, ప్రస్తుతం రవి వర్మ అనే రియల్టర్ పేరిలో ఉంది.ఆదివారం అర్ధరాత్రి, రియల్టర్ అనుచరులతో కలిసి గోరిలను తవ్వించి, అందులో ఉన్న అస్థికలను మాయం చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. సోమవారం తెల్లవారుజామున ఇది గమనించిన వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వీకుల అస్థికలను తిరిగి ఇవ్వాలని, సమాధులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షులు టి. యాదీష్ తీవ్రంగా స్పందించారు. “ఎంతటి వారైనా సరే, దళితులకు న్యాయం జరిగేంత వరకు బీజేపీ అండగా ఉంటుంది. అస్థికలు అందజేయకపోతే, దళిత నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం” అని హెచ్చరించారు.

# హకీంపేటలో 8 కోట్లతో ఏటీసీ భవనం నిర్మాణానికి భూమిపూజ



**కొడంగల్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి సెప్టెంబర్ 3న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 8 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ కేంద్రం గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలను అందించనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ“కొడంగల్ నియోజకవర్గ ప్రజలు ఎంతో అదృష్టవంతులు. ప్రభుత్వ లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని ఐటీఐలను ఆధునీకరించి, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చడం. పదవ తరగతి పాసైన యువతీ యువకులకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ కేంద్రాలు కీలకంగా నిలుస్తాయి” అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మంత్రి పేర్కొన్నారు. “స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉన్నత విద్యావంతులకు, ఏటీసీ సెంటర్ల ద్వారా గ్రామీణ యువతకు శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి ప్రయోజనం కలుగుతుంది” అని వివరించారు.టాటా గ్రూపుతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా సిఎస్ఆర్ నిధుల ద్వారా 4,000 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా యువతకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏటీసీ కేంద్రాల ద్వారా గ్రామీణ యువతకు భవిష్యత్తు నిర్మాణంలో బలమైన మద్దతు లభించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్మశాన వాటిక స్థలాన్ని కాపాడండి

## - తాసిల్దార్‌కు గ్రామస్తుల వినతి



**వెల్దండ, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో ఉన్న ఎస్సీ స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ గ్రామస్తులు తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 3న వెల్దండ తాసిల్దార్ కార్తీక్ కుమార్‌ను కలిసి, సర్వే నెంబర్ 241/2లో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ స్థలంలో సమీప పొల యజమాని దాదాపు 40 గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. స్మశాన వాటిక స్థలాన్ని కొలతలు వేసి, కంచ వేసే చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ వినతిలో మాజీ వార్డు సభ్యులు కొప్పు వెంకటయ్య, హరిప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లపల్లిలో గణనాథుడి పూజలో పాల్గొన్న ఎస్సై దివ్య



**కొత్తపల్లిగోరి, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 3న శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడిని స్థానిక ఎస్సై దివ్య దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ"వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల ఐక్యతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. గ్రామస్థులు శాంతి, సౌభ్రాతృత్వంతో ఈ ఉత్సవాలను జరుపుకుంటూ విజయవంతం చేయాలి" అని ఆకాంక్షించారు. ఆమె సేవను గుర్తించి కమిటీ మహిళా సభ్యులు చిరిపోతుల లక్ష్మి, బిళ్ల రజిత, పనాస రమ, కానిగంటి రమ, కసుబోసుల జ్యోతి, పంచగిరి వనమాల తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-అధికారులకు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి ఆదేశం**



**మానకొండూరు, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూరు నియోజకవర్గంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 3న మానకొండూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. "లేక్ వ్యూ వద్ద మూడు పెద్ద క్రేన్లు, చిన్న క్రేన్లు అందుబాటులో ఉంచాం. భక్తుల రద్దీకి అనుగుణంగా మంచినీరు, వైద్య సేవలు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు??లోనే అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీపీఓ, ఎంపీడీవో, తహశీల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, కొండ సురేష్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి: కలెక్టర్ పమేలా



**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ "ఉపాధ్యాయులు తల్లిలా విద్యార్థులను ఆదరిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యా విషయాలు వివరించాలి. హాజరు శాతం పెంచేందుకు ఇది కీలకం" అని తెలిపారు. ఈ సందర్భంగా 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు, 95 ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలు బహుమతులుగా అందజేశారు. "పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలి" అని కలెక్టర్ ఆకాంక్షించారు. "లాంగ్వేజ్ లాంతర్న్" క్లబ్ లోగోను ఆవిష్కరించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని వాకడే, ఎమ్మెల్యే కవ్వంపల్లి, విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సురేష్ కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు

**- ఎమ్మెల్యే నాయిని భరోసా**



**వరంగల్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ రఘునాథ్ కాలనీలో విద్యుత్ ఘాతంతో దగ్ధమైన సురేష్ ఇంటిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, తక్షణ ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో స్థిర నివాసం కోసం ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. 'ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్, డివిజన్ అధ్యక్షులు పూర్ణ, చెన్నమల్లు, బొమ్మ సురేష్, పద్మ, రఫి, బాలకృష్ణ, గొర్రె మహేష్, పృథ్వి, ఆశ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన రవీందర్ రెడ్డి, సంతాజి



**హుస్నాబాద్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: హుస్నాబాద్ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామ తాజా మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి, చింతలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కుడుతాడి సంతాజి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన నేతలు బీజేపీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ప్రజలందరిపై గణపయ్య ఆశీస్సులు ఉండాలి: ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ వినాయక మండపాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెప్టెంబర్ 3న గణపతి నవరాత్రి సందర్భంగా ది కాకతీయ ఖని కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హనుమాన్ నగర్, లక్ష్మీ నగర్, ఎల్బీ నగర్, గాంధీ కాలేజీ, బుద్ధారం, వడ్డెర కాలనీ మండపాల్లో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. "వినాయక చవితి వేడుకలు ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరగాలి. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలి" అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుర్గం మారుతి



**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది దుర్గం మారుతి నేతకాని నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, ప్రతినిధి బి. వెంకట మల్లయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల కోసం 11 డిమాండ్లతో టీయూజేఏసీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. "తెలంగాణ ఉద్యమం వేరు, ఉద్యమకారుల హక్కుల సాధన వేరు" అని స్పష్టం చేశారు.

# సేవా పంథా ద్వారా యువతలో చైతన్యం పెంపొందించాలి

**- శివ కుమార్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హైదరాబాద్‌లోని ఆకాశవాణి స్టూడియోలో ఇంటర్వ్యూకు హాజరైన సామాజిక కార్యకర్త శివ కుమార్ మాట్లాడుతూ"ఆల్ ఇండియా రేడియో వేదికపై నా సేవా ప్రయాణాన్ని పంచుకోవడం నాకు ఎంతో గౌరవంగా అనిపించింది. ఇది నా వ్యక్తిగత ప్రయాణానికి మాత్రమే కాదు, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఒక గొప్ప అవకాశం" అని అన్నారు. అవయవదానం పై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించిన ఆయన, రైతుల శ్రేయస్సు కోసం ప్రారంభించిన శివ అగ్రి క్లినిక్ గురించి కూడా మాట్లాడారు. "రైతులకు శాస్త్రీయంగా, సులభంగా అర్థమయ్యే వ్యవసాయ సమాచారం అందించేందుకు ఈ క్లినిక్‌ను ప్రారంభించాం. ఇది రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తోంది" అని తెలిపారు. తాను అందుకున్న నేషనల్ యూత్ అవార్డు గురించి కూడా ఈ సందర్భంగా వివరించారు. "ఈ అవార్డు నాకు దేశవ్యాప్తంగా యువతలో సేవా భావనను చాటేందుకు ప్రేరణగా నిలిచింది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది" అని అన్నారు. తన సేవా పంథాను మరింత మందికి చేరవేయడానికి అవకాశం కల్పించిన ఏఐఆర్ హైదరాబాద్‌కు శివ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఈ వేదిక ద్వారా నా మాటలు వినిపించగలిగిన ప్రతి యువకుడిలో ఒక చిన్న మార్పు వచ్చినా, అది నా సేవా ప్రయాణానికి నిజమైన అర్థం" అని ఆయన పేర్కొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే జీఎస్సార్ ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 3న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడుతూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు వివరించారు.విద్యార్థులు పేర్కొన్న సమస్యల్లో పాత ఆర్వో వాటర్ ప్లాంట్ పని చేయకపోవడం, వేడి నీటి కోసం గ్లీజర్ అవసరం, మూడు నెలలుగా కాస్మోటిక్ సామాగ్రి అందకపోవడం, డిజిటల్ క్లాస్‌రూమ్, క్రీడా సామాగ్రి, దోమల నివారణకు మెష్ డోర్లు, సరిగా పనిచేయని ఫ్యాన్లు వంటి అంశాలు ఉన్నాయి. ఎమ్మెల్యే వెంటనే ఏటూరునాగారం ఐటిడిఏ పీవోకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. వీలైనంత త్వరగా ఎస్టిమేట్లు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.అంతేకాక, వసతి గృహాన్ని పక్కనున్న భవనంలోకి మార్చాలని సూచించారు. కిచెన్ షెడ్‌లో వంటలు, స్టోర్‌రూమ్‌లో కందిపప్పు, వంట నూనె, ఇతర సామాగ్రిని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ"సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా వారి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది" అని తెలిపారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా చదువుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---



**సుందరశాలలో కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వల్ల మునిగిన 200 ఎకరాల పత్తి పంటలను కలెక్టర్ దీపక్ కుమార్ తో కలిసి పరిశీలించిన మంత్రి వివేక్**

## ఖో-ఖో చాంపియన్‌షిప్ ప్రారంభం



**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ అర్బన్ ఖో-ఖో అండర్ 14, అండర్ 17 బాలుర-బాలికల పోటీలు బుధవారం సీతారాంపూర్‌లోని ఐ వి హై విద్యాసంస్థల్లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. చైర్మన్ పసుల మహేష్, డైరెక్టర్ జయశ్రీ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఈ పోటీల్లో 63 టీమ్‌లు పాల్గొన్నాయి. “ఖో-ఖో ఆటకు వేగం, చురుకుదనం, బుద్ధి అవసరం. యువ అథ్లెటిక్స్ పట్టుదలతో ఆడాలి” అని మహేష్ గారు సూచించారు. ఈరోజు బాలుర పోటీలు ముగిశాయి, రేపు బాలికల పోటీలు జరుగనున్నాయి. కార్యక్రమానికి సహకరించిన ఎస్ జీ ఎఫ్ ఛాంపియన్‌షిప్‌కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి కరీంనగర్‌లో ఘన స్వాగతం



**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన రామచంద్ర రావు తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు పర్యటనకు వచ్చారు. సెప్టెంబర్ 3న గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి రాజీవ్ రహదారి వద్ద జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రేణికుంట టోల్గేట్ వద్ద తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జగదీశ్వర చారి, ముత్యాల జగన్ రెడ్డి, మాడ వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మహిపాల్ రెడ్డి, కొలిపాక రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


## నిమజ్జన ఏర్పాట్ల పనులు వేగవంతం చేయండి

**-సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గణేష్ నిమజ్జనానికి సంబంధించి కరీంనగర్ మున్సిపల్ నిధుల నుంచి అత్యవసరంగా కేటాయించిన ?60.75 లక్షల పనులను తక్షణమే పూర్తి చేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యానగర్, శ్రీరాంనగర్ కాలనీల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన, రాత్రి -పగలు తేడా లేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో రోడ్ల గుంతలు పూడ్చడం, మొరం -డస్ట్ వేసే పనులు తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఫోన్ ద్వారా పురమాయించారు.

## గ్రామ పాలన ఆఫీసర్స్ కు సెప్టెంబర్ 5న నియామక పత్రాలను అందజేయనున్న ముఖ్యమంత్రి



**వనపర్తి,సెప్టెంబర్ 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
ప్రభుత్వం ఇటీవల కాలంలో నిర్వహించిన గ్రామ పాలన ఆఫీసర్స్ ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణులైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 5న నియామక పత్రాలను హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి చేతుల మీదగా అందజేసేందుకు జిల్లాలో ఉత్తీర్ణత సాధించిన లబ్ధిదారుల నియమక పత్రాలు ఇచ్చేందుకు సన్నహక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సిసిఎల్ ఉన్నతాధికారి లోకేష్ కుమార్ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని గ్రామ పాలన ఆఫీసర్స్ ఉత్తర్వుల నివేదిక పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 15 మండల పరిధిలో ఉన్న 228 గ్రామపంచాయతీల్లో 133 క్లస్టర్ ఉండగా అందులో 135 మంది ఎగ్జామ్స్ రాయగా... 109 మంది అభ్యర్థుల అర్హుల జాబితాను అధికారులు తయారు చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్స్ లుగా 81 మంది కి నియామక పత్రాలను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. అర్హులైన లబ్ధిదారులను హైదరాబాదుకు తీసుకెళ్ళేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పలువురు పాల్గొన్నారు.

# 70వేల మందికి ఉపాధి అవకాశాలు..!

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్రమంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. దేశంలో కీలకమైన ఖనిజాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి రూ. 1,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 సంవత్సరం వరకు ఆరు సంవత్సరాల కాలానికి వర్తిస్తుంది. ఇది కీలకమైన ఖనిజాల వెలికితీత కోసం బ్యాటరీ వ్యర్థాలు, ఈ-వ్యర్థాలను రీసైకిల్ చేసే సామర్థ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కొత్త యూనిట్లలో పెట్టుబడి పెట్టడంతో పాటు ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణ, ఆధునీకరణ, వైవిధ్యీకరణకు ఈ పథకం వర్తిస్తుంది. యూనిట్‌కు మొత్తం ప్రోత్సాహకం ( ప్లస్ సబ్సిడీ) పెద్ద యూనిట్లకు రూ.50కోట్లు, చిన్న యూనిట్లకు రూ.25 కోట్ల గరిష్ట పరిమితి ఉంటుంది.ఈ పథకం దాదాపు రూ.8,000 కోట్ల పెట్టుబడిని తీసుకువస్తుందని.. దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 70వేల ఉద్యోగాలను తీసుకువస్తాయని భావిస్తున్నారు. ఈ పథకం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ లో భాగంగా ఉంటుంది. భారత్‌లో ఇలాంటి ఖనిజాల దేశీయ సరఫరా



పెంచడం, సరఫరా గెలుసును బలోపేతం చేయడం దీని లక్ష్యం. వీటిని ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, ఇతర హైటెక్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఈ ఖనిజాల గనులు సిద్ధంగా ఉండి.. ఉత్పత్తిని ప్రారంభించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. రీసైక్లింగ్ కోసం ఉపయోగించే ముడి పదార్థంలో ఈ-వ్యర్థాలు (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు), లిథియం అయాన్ బ్యాటరీ స్క్రాప్, పాత వాహనాల ఉత్ప్రేరక కన్వర్టర్లు, ఇతర స్క్రాప్ ఉంటాయి. ఇది పెద్ద పారిశ్రామికవేత్తల నుంచి చిన్న వ్యవస్థాపకులు, స్టార్టప్‌ల వరకు ప్రయోజనం కలుగుతుంది. మొత్తం రూ.1500 కోట్లలో మూడింట ఒక వంతు చిన్న, కొత్త రీసైక్లర్లకు కేటాయించారు. ఈ పథకం కింద రెండు రకాల సబ్సిడీలు అందుబాటులో ఉంటాయి. మొదటిది కాపెక్స్ సబ్సిడీ, దీని కింద ప్లాంట్, యంత్రాలను ఏర్పాటు చేయడానికి 20శాతం సబ్సిడీ అందుబాటులో ఉంటుంది.సకాలంలో ఉత్పత్తిని ప్రారంభించే వారికి పూర్తి సబ్సిడీ ఇవ్వబడుతుంది. ఆలస్యమైతే తక్కువ సబ్సిడీ ఇస్తారు. రెండోది ఒపెక్స్ సబ్సిడీ. దీని కింద బేస్ ఇయర్ (2025-26) తో పోలిస్తే పెరిగిన అమ్మకాలకు బహుమతులు సైతం ఇస్తారు. 2026-27 నుండి 2030-31 వరకు, మొదటి దశలో 40శాతం సబ్సిడీ.. ఐదవ సంవత్సరం వరకు 60శాతం సబ్సిడీ ఇస్తారు. ఈ పథకం కింద కొన్ని పరిమితులు విధించారు. పెద్ద పరిశ్రమలకు మొత్తం సబ్సిడీ రూ.50కోట్ల వరకు.. చిన్న పరిశ్రమలు, స్టార్టప్‌లకు రూ.25కోట్ల వరకు ఉంటుంది. ఇందులో ఒపెక్స్ సబ్సిడీ పరిమితి వరుసగా రూ.10 కోట్లు.. రూ.5 కోట్లుగా నిర్ణయించారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఈ-వ్యర్థాలను ఉత్పత్తి చేసే దేశాలలో ఒకటి. లిథియం, కోబాల్ట్, నికెల్, రాగి వంటి విలువైన ఖనిజాలు పాత

# గాడిద గురించి ఎవరైనా చింతించారా..

## వీధి కుక్కల అంశంపై కమల్‌హాసన్

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రస్తుతం వీధి కుక్కల స్వైరవిహారం, రేబిస్ వ్యాధి, సుప్రీంకోర్టు ఆదేశాల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ మధ్య కాలంలో కుక్క కాటు ఘటనలు పెరిగిపోవడం, వీధి కుక్కలను షెల్టర్ హోమ్స్‌కు తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడం, అది సబబు కాదని జంతు ప్రేమికులు ఆందోళన చేయడం లాంటి పరిణామాల నేపథ్యంలో ఈ చర్చ మొదలైంది.ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు కమల్ హాసన్ నటించిన ఓ చిత్రంలోని డైలాగ్ వైరల్ అవుతోంది. కమల్ హాసన్ నటించిన ‘ఆళవందాన్’ చిత్రం 2001లో విడుదలైంది. ఆ సినిమాలో శునకాల గురించి ఉన్న ఓ డైలాగ్ ప్రస్తుతం తమిళనాడులో వైరల్‌గా మారింది. ‘నేను పెంచిన కుక్కను నేను ఎలా చంపగలను. ఒకవేళ అది పిచ్చిది అయితే మాత్రం దాన్ని చంపాలి’ అని ఆ డైలాగ్ ఉంటుంది. ఆ డైలాగ్‌ను తమిళనాడులో నెటిజన్‌లు వైరల్ చేస్తున్నారు. వీధి కుక్కల సమస్య గురించి ఆయన



ఎన్నో ఏళ్ల క్రితమే అవగాహన కల్పించారని నెటిజన్‌లు కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో ‘ఆళవందాన్’ సినిమాలోని డైలాగ్ వైరల్ అవుతున్న విషయాన్ని బుధవారం చెన్నై విమానాశ్రయం బయటకు వచ్చిన కమల్‌హాసన్ ముందు మీడియా ప్రస్తావించింది. దాంతో ఆయన మాట్లాడుతూ.. ‘మనం సాధ్యమైనంతలో ప్రతి జంతువుకు రక్షణ కల్పించాలి. ఎన్నో దశాబ్దాలపాటు బరువులు మోసిన గాడిదలు ఇప్పుడు కనుమరుగయ్యాయి. ఇప్పుడు వాటి గురించి ఎవరైనా చింతిస్తున్నారా..? వాటిని రక్షించడం గురించి ఎవరైనా మాట్లాడారా..? కేవలం కుక్కల విషయంలోనే ఎందుకు మాట్లాడుతున్నారు..?’ అని ప్రశ్నించారు. కాగా వీధి కుక్కల దాడులవల్ల ఢిల్లీ, పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం.. ఎనిమిది వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఇటీవల ఆదేశించింది. దీనిపై జంతుప్రేమికులు అభ్యంతరం తెలుపడంతో.. రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇతర శునకాలను వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత ఎక్కడి నుంచి తెచ్చారో అక్కడే వదిలిపెట్టాలని సూచించింది.

## గణేష్ ఊరేగింపులోకి దూసుకెళ్లిన వాహనం..

**ముగ్గురు మృతి, 22 మందికి గాయాలు**



**రాయ్‌పూర్ సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం కోసం ఊరేగింపుగా తీసుకెళ్తున్న జనంపైకి వాహనం దూసుకెళ్లింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. 22 మంది గాయపడ్డారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జాష్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం రాత్రి జురుదండ్ గ్రామంలో నిర్వహించిన గణేష్ ఊరేగింపులో వంద మందికిపైగా స్థానికులు పాల్గొన్నారు.కాగా, మద్యం మత్తులో డ్రైవ్ చేసిన వ్యక్తి ఎస్‌యూవీతో ఆ ఊరేగింపులోకి దూసుకెళ్లాడు. ఈ సంఘటనలో ముగ్గురు మరణించగా, 22 మంది గాయపడ్డారు. మృతులను 17 ఏళ్ల విపిన్ ప్రజాపతి, 19 ఏళ్ల అరవింద్ కెర్కెట్టా, 32 ఏళ్ల ఖిరోవతి యాదవ్‌గా గుర్తించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. సుర్గుజా జిల్లాలోని అంబికాపూర్ మెడికల్ కాలేజీకి వారిని తరలించినట్లు చెప్పారు. మరోవైపు మద్యం సేవించి డ్రైవ్ చేసిన ఎస్‌యూవీ డ్రైవర్ అయిన 40 ఏళ్ల సుఖ్‌సాగర్ వైష్ణవ్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## 20 మంది మావోయిస్టులు లొంగుబాటు



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో బుధవారం దాదాపు 20 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 11 మందిపై రూ.33 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. వీరంతా గతంలో అనేక విధ్వంసక ఘటనల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులందరికీ ఒక్కొక్కరికి ప్రభుత్వ సాయం కింద రూ.50 వేలు అందించారు. అంతేకాదు వారికి పునరావాసం కల్పిస్తామని ఎస్పీ తెలిపారు.

## విక్టరీ పరేడ్‌లో రోబో తోడేళ్లను ప్రదర్శించిన చైనా

**బీజింగ్ సెప్టెంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బుధవారం (సెప్టెంబర్ 3) జరిగిన విక్టరీ పరేడ్‌లో చైనా సైనిక శక్తిని చాటింది. నేడు జరిగిన ఈ విక్టరీ పరేడ్‌లో చైనా రోబో తోడేళ్లను ప్రదర్శించి సైనిక శక్తిలో అత్యాధునిక యంత్రాలతో మిగతా దేశాలకంటే ముందంజలో ఉన్నామని ప్రపంచానికి సంకేతాన్నిచ్చింది. ప్రధానంగా ఈ ప్రదర్శనతో అమెరికాకు గట్టి హెచ్చరికనే పంపింది. ఈ రోబో నాలుగు కాళ్లతో కుక్క ఆకారంలో కనిపించినప్పటికీ.. తోడేలు అని చైనా ప్రచారం చేసింది. ఈ రోబోలు సైనికులను భర్తీ చేయగలదు. యుద్ధంలో సైనికులకు బదులుగా రోబోలను ఉపయోగించే విధంగా ప్రాణ నష్టాన్ని నివారించేందుకు చైనా కొత్త ఆవిష్కరణ కనిపెట్టింది. శత్రువుల్ని కచ్చితమైన లక్ష్యాలలో సమర్థవంతంగా మట్టుబెట్టగలదని చైనా మీడియా ఆగస్టులోనే వెల్లడించింది. రోబో తోడేళ్లకు సంబంధించిన వీడియోను కూడా చైనా మీడియా షేర్ చేసింది.